# కామంచి

కామంచి మొక్క సమూలముగా ఔషధముగా ఉపయోగపడుతుంది. దీనిని దగ్గు, ఆస్తమా, అల్సర్లు, కీళ్ళనొప్పులకు ఉపయోగిస్తారు.

**నేలలు :** దీనిని అన్ని రకముల నేలల్లోనూ పండించవచ్చును.

**వాతావరణం :** అన్నిరకాల వాతావరణములలోనూ పెరుగుతుంది.

**పంటకాలం :** జూన్-జూలై నెలలు నాటేందుకు అనుకూలము. వర్షాధారంగా కూడా సాగుచేయవచ్చును.

**ప్రవర్ధనం :** విత్తనము ద్వారా వ్యాప్తి చేస్తారు.

**విత్తన మోతాదు :** ఎకరాకు 150-200 గ్రాములు.

**నారుపెంచుట మరియు నాటుట :** విత్తనము మే-జూన్ నెలల్లో నారు పోసుకోవాలి. 30 రోజుల వయస్సు ఉన్ననారును 60×60 సెం.మీ. దూరంలో నాటుకోవాలి.

**ఎరువులు :** ఈ పంటకు ఎరువులు అంతగా అవసరంలేదు. ఆఖరి దుక్కిలో ఎకరాకు 4-5 టన్నుల పశువుల ఎరువును వేసుకోవాలి.

**అంతరకృషి :** తొలిదశలో అనగా నాటిన 30 రోజుల తరువాత మరియు 60 రోజులకొకసారి కలుపు తీయాలి.

**నీరుకట్టుట :** పంటకు అవసరమైనప్పుడు తగినంత నీటిని పూతకు వచ్చే వరకు కట్టాలి.

**కోత :** నాటిన 4-5 నెలల్లో ఈ పంట కోతకు సిద్ధమవుతుంది. పండ్లు లేత ఆకుపచ్చరంగు నుండి ముదురు ఆకుపచ్చ రంగుకు మారే దశలో పంటను కోసి నీడలో ఆరబెట్టాలి.

**దిగుబడి :** ఎకరాకు 200 నుండి 250 కిలోలు (ఎండిన తరువాత).

**నికర ఆదాయము :** ఎకరానికి సుమారు రూ. 4000/- ఖర్చు. అంతర పంటగా కూడా వర్షాధారంగా తోట పంటలలో సాగు చేసుకోవచ్చు. నీటి వసతి ఉంటే ఇంకో రెండు కత్తిరింపులు చేసుకోవచ్చును.


సుగంధ మరియు ఔషధ మొక్కల సాగుపై మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన చిరునామా :

**"సీనియర్ సైంటిస్ట్ (హార్టికల్చర్), హెర్బల్ గార్డెన్, రాజేంద్రనగర్, హైదరాబాద్ - 500 030",**

ఫోన్ నెం. : 040-2401333

లేదా

**"చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఔషధ మరియు సుగంధ తైల మొక్కల బోర్డు, 6వ అంతస్తు, ఎ.పి.జి.యల్.ఐ. భవంతి, తిలక్‌రోడ్, ఆబిడ్స్, హైదరాబాద్".**

ఫోన్ నెం. : 040-55364094